# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 119 | మంగళవారం | 12-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938




GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >


# ఆ ఆరు నెలలు నరకం చూశా

బాలీవుడ్ స్టార్ నటి కియారా అద్వానీ, తల్లి అయిన తర్వాత తన జీవితంలో చోటు చేసుకున్న భావోద్వేగ మార్పుల గురించి మొదటిసారి మనసు విప్పి మాట్లాడారు. 2025 జూలైలో తన కుమార్తె సారాయకు జన్మనిచ్చిన తర్వాత, తను ఎదుర్కొన్న పోస్ట్‌పార్టమ్ (బిడ్డ పుట్టిన తర్వాత వచ్చే మానసిక స్థితి) దశ గురించి ఒక ఇంటర్వ్యూలో వివరిస్తూ ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. బిడ్డ పుట్టిన తర్వాత తన గుర్తింపు పూర్తిగా మారిపోయిందని కియారా తెలిపారు. “మొదటి ఆరు నెలలు నాపై నాకు జాలి చూపించుకోవడం కూడా చాలా కష్టంగా అనిపించేది నరకం చూశా. ఎప్పుడూ ఇతరుల గురించి ఆలోచించే నేను, మొదటిసారి నా కోసం నేను సమయం కేటాయించుకోవాలని గ్రహించాను. నాలోని భావాలను అర్థం చేసుకోవడానికి, నన్ను నేను ప్రేమించుకోవడానికి ఈ మాతృత్వం ఒక గొప్ప మలుపులా నిలిచింది” అని కియారా ఎమోషనల్ అయ్యారు.

తన కష్టకాలంలో భర్త సిద్ధార్థ్ మల్హోత్రా అందించిన మద్దతును కియారా కొనియాడారు. “ఆ రోజుల్లో నేను చాలా సున్నితంగా ఉండేదాన్ని, చిన్న చిన్న విషయాలకే ఏడ్చేసేదాన్ని. సిద్ధార్థ్ తన సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉన్నా, అర్ధరాత్రి వేళ కూడా మా అమ్మ ఇంటికి వచ్చి నన్ను కలిసేవాడు. డాక్టర్ సలహా మేరకు నన్ను ప్రతిరోజూ రాత్రి పూట బయట డ్రైవ్‌కు తీసుకెళ్లేవాడు. ఆ చిన్న ప్రయాణం నాకు స్వచ్ఛమైన గాలిని, మానసిక ప్రశాంతతను ఇచ్చేది” అని ఆమె చెప్పుకొచ్చారు. కాగా.. 2023లో పెళ్లి చేసుకున్న ఈ జంట, గతేడాది పండంటి బిడ్డకు జన్మనిచ్చారు. ప్రస్తుతం కియారా తన తదుపరి చిత్రం ‘టాక్సిక్’ విడుదలకు సిద్ధమవుతోంది. కన్నడలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో యష్, నయనతార వంటి స్టార్లతో కలిసి ఆమె నటిస్తోంది. మాతృత్వంలోని కష్టసుఖాలను దాటుకుని, మళ్లీ వెండితెరపై మెరవడానికి కియారా సిద్ధంగా ఉన్నారు. ఇందులో రుక్మిణి వసంత్, తారా సుతారియా కూడా కీలక పాత్రలో కనిపించబోతున్నారు.



# ఓటీటీలో టాప్ ట్రెండింగ్‌లో ‘డెకాయిట్’




టాలీవుడ్ నటుడు అడవి శేష్ తాజాగా నటించిన ‘డెకాయిట్’ చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని రోజుల క్రితం విడుదలైన ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద పర్వాలేదనే స్థాయి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో మాత్రం ఈ మూవీకి ప్రేక్షకుల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ‘డెకాయిట్’ ఇండియాలో ప్రైమ్ వీడియోలో నంబర్ 1 ట్రెండింగ్‌లో కొనసాగుతున్నట్లు ఆ సంస్థ అధికారికంగా ప్రకటించింది. దీంతో బాక్స్ ఆఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోకపోయినా, ఓటీటీలో మాత్రం ఈ సినిమాకు మంచి ఆదరణ లభిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించగా, షానీల్ డియో దర్శకత్వం వహించారు. సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ నిర్మించిన ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు.

# రిలీజ్‌కు సిద్ధమైన ‘విశ్వనాథ్ అండ్ సన్స్’



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, టాలీవుడ్ క్లాస్ డైరెక్టర్ వెంకీ అట్లూరీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ఈ సినిమా ఒక స్వచ్ఛమైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని స్పష్టం చేయడంతో, థియేటర్లలో ఈ మూవీ ఎప్పుడు వస్తుందా అని సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా అప్‌డేట్ ప్రకారం.. ఈ చిత్రాన్ని స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. అయితే, వసూళ్ల పరంగా బాక్సాఫీస్ వద్ద పక్కా ప్లానింగ్‌తో ఉన్న చిత్ర యూనిట్, ఒక రోజు ముందుగానే అంటే ఆగస్టు 14న సినిమాను విడుదల చేయాలని యోచిస్తోందట.

ఇలా చేయడం వల్ల స్వాతంత్ర దినోత్సవ సెలవుతో పాటు శని, ఆదివారాలు కూడా కలిసి వస్తాయని ఈ మాస్టర్ ప్లాన్ వేసినట్లు టాక్. ఈ లాంగ్ వీకెండ్ అడ్వాంటేజ్‌తో రికార్డు స్థాయి కలెక్షన్లు రాబట్టవచ్చని నిర్మాత దిల్ రాజు బృందం స్కెచ్ వేసినట్లు సమాచారం. తెలుగు, తమిళ భాషల్లో భారీ ఎత్తున ఈ సినిమా విడుదల కానుంది. కాగా.. ఈ చిత్రంలో సూర్య సరసన ‘ప్రేమలు’ ఫేమ్ మమిత బైజు కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్ట్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈమూవీని నిర్మిస్తున్నాయి. జీవీ ప్రకాష్ కుమార్ అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. వెంకీ అట్లూరీ మార్క్ ఎమోషన్స్, ఫ్యామిలీ సెంటిమెంట్‌కు సూర్య పవర్‌ఫుల్ యాక్టింగ్ తోడైతే, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అంశాలు పుష్కలంగా ఉండటంతో ఆగస్టు నెలలో ఈ ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ సందడి మామూలుగా ఉండదనిపిస్తోంది.

# ఇది నా కెరీర్‌లో మరుపురాని క్షణం

యంగ్ హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ తన కెరీర్‌లో మరో అద్భుతమైన మైలురాయిని చేరుకోబోతున్నారు. మే 14న ప్రతిష్టాత్మకమైన కాన్స్ ఫిలిం ఫెస్టివల్ వేదికపై ఆమె మొదటిసారి సందడి చేయనున్నారు. ఇటీవల విడుదలైన ఆమె చిత్రం ‘లోకా – చాప్టర్ 1 – చంద్ర’ ఘన విజయం సాధించిన నేపథ్యంలో, ఈ అంతర్జాతీయ ఆహ్వానం అందడం పట్ల ఆమె ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. “సినిమా ప్రపంచంలో కాన్స్ ఫెస్టివల్‌కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. అలాంటి వేదికపై అడుగుపెట్టడం నాకు చాలా గర్వంగా అనిపిస్తోంది. ముఖ్యంగా ‘లోకా’ సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణ చూస్తుంటే, నా కాన్స్ అరంగేట్రం నాకు మరింత స్పెషల్‌గా అనిపిస్తోంది” అని కళ్యాణి తన ఎగ్జైట్‌మెంట్‌ను పంచుకున్నారు.

ప్రస్తుత కాలంలో భారతీయ సినిమాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్న తీరుపై కళ్యాణి హర్షం వ్యక్తం చేశారు. “మన కథలు, మన గొంతుకలు ఇప్పుడు గ్లోబల్ స్థాయిలో వినిపిస్తున్నాయి. ఈ గొప్ప మార్పులో నేను కూడా ఒక భాగం కావడం, నా కెరీర్ ఈ దశలో ఉండగా కాన్స్ వంటి వేదికను అనుభవించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను” అని ఆమె పేర్కొన్నారు. ఈ వేడుకను ఎటువంటి ఒత్తిడి లేకుండా, ఎంతో హాయిగా ఆస్వాదించాలని తాను అనుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రెడ్ కార్పెట్ మీద కళ్యాణి ఎలా కనిపిస్తారనే దానిపై ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దీనిపై ఆమె స్పందిస్తూ.. “నా అవుట్‌ఫిట్ గురించి నేను కూడా చాలా ఎగ్జైటెడ్‌గా ఉన్నాను. కొన్ని విషయాలు ఇంకా ప్లాన్ చేస్తున్నాం, కానీ కచ్చితంగా అందరినీ ఆకట్టుకునేలా నా లుక్ ఉంటుంది. ఇది నా కెరీర్‌లోనే మరుపురాని క్షణం” అని చెప్పారు. ‘లోకా – చాప్టర్ 1 – చంద్ర’ సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిన కళ్యాణి, ఇప్పుడు కాన్స్ వేదికపై తన మెరుపులు మెరిపించడానికి సిద్ధమవుతున్నారు.



BCINEET OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 119 | మంగళవారం | 12-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కె | ఫోన్ : 7337375938



## బాలయ్య-కొరటాల సినిమాలో
# బాలీవుడ్ స్టార్ హీరోయిన్..?

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ హీరోగా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించనున్న 'NBK112'పై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ అధికారికంగా ప్రకటించగా... ఇప్పుడు హీరోయిన్ విషయంలో ఆసక్తికర వార్త వైరల్ అవుతోంది. బాలయ్య సరసన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ విద్య బాలన్ నటించే అవకాశముందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

గతంలో 'ఎన్టీఆర్ బయోపిక్'లో బాలయ్య-విద్యా బాలన్ కాంబినేషన్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. దీంతో మరోసారి ఈ జోడీని తెరపై చూపించేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. కొరటాల శివ సినిమాల్లో మహిళా పాత్రలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉండటంతో... ఈ సినిమాలో కూడా హీరోయిన్ పాత్ర కీలకంగా ఉండబోతుందని సమాచారం.

## 'మనీ హెయిస్ట్' ఫ్యాన్స్‌కు
# నెట్‌ఫ్లిక్స్ సర్‌ప్రైజ్




స్పానిష్ వెబ్ సిరీస్ 'ల కాసా డీ పాపెల్' .. ఇంగ్లీష్ లో 'మనీ హెయిస్ట్' పేరుతో ప్రపంచవ్యాప్తంగా ఎంతటి ప్రభంజనం సృష్టించిందో మన అందరికీ తెలిసిందే. నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారమైన ఈ గ్లోబల్ హిట్ సిరీస్ మొత్తం 5 సీజన్లతో ముగిసిన సంగతి తెలిసిందే. అయితే ఈ వరల్డ్ ఆఫ్ మనీ హెయిస్ట్ ఇంకా ముగియలేదంటూ నెట్‌ఫ్లిక్స్ తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చింది.

ప్రొఫెసర్ ఈజ్ బ్యాక్..

నెట్‌ఫ్లిక్స్ ఇటీవల విడుదల చేసిన ప్రోమోతో అభిమానుల్లో మళ్లీ కొత్త ఊపు వచ్చింది. 'వరల్డ్ ఆఫ్ మనీ హెయిస్ట్' పేరుతో ఈ సిరీస్‌ను మళ్లీ సరికొత్త కథలతో ముందుకు తీసుకెళ్లేందుకు సన్నాహాలు స్టార్ట్ అయ్యాయి. దీంతో ప్రొఫెసర్ అభిమానులు ఓ రేంజ్ లో ఎగ్జైట్ అవుతున్నారు. ప్రస్తుతం ఈ సిరీస్ పనులు ప్రారంభమయ్యాయని, త్వరలోనే అధికారికంగా స్ట్రీమింగ్‌కు రానుందని సమాచారం. ఇదిలా ఉండగా మనీ హెయిస్ట్‌కు లింక్ ఉన్న మరో క్రేజీ స్పిన్ -- ఆఫ్ సిరీస్ 'బెర్లిన్' గురించి కూడా బిగ్ అప్‌డేట్ వచ్చింది. బెర్లిన్ మొదటి సీజన్ సూపర్ హిట్ అవ్వడంతో, సీజన్-2 స్ట్రీమింగ్‌కు రెడీ అవుతుంది. బెర్లిన్ సీజన్-2 మే 15న నెట్‌ఫ్లిక్స్‌లో రాబోతోంది. మనీ హెయిస్ట్ కథ స్టార్ట్ కాకముందు బెర్లిన్ టీమ్ చేసిన దోపిడీల నేపథ్యంలో ఈ సిరీస్ సాగనుంది. మొత్తానికి మనీ హెయిస్ట్ ప్రేమికులకు ఈ వేసవిలో నెట్‌ఫ్లిక్స్ అదిరిపోయే వినోదాన్ని పంచడానికి సిద్ధమైపోయింది.

## తాతయ్య సూపర్ హీరో అయితే..!



ఏడుపదుల వయసులో విశ్రాంతి తీసుకుంటూ హాయిగా వృద్ధాప్య జీవితాన్ని గడుపుతున్న మన తాతయ్యకు సూపర్ పవర్స్ వస్తే..? ఆహా.. ఆ ఊహే అదిరిపోయేలా ఉంది కదా! కానీ ఇది ఊహ కాదు నిజమే. సూపర్ హీరో శక్తులున్న ఓ వృద్ధుడు.. తన మనవడితో కలిసి సాహసాలు చేస్తున్నాడు. మరి ఈ తాతామనవళ్ల కథేంటో తెలుసుకోవాలంటే 'ది గ్రేట్ గ్రాండ్ సూపర్ హీరో' సినిమా చూడాల్సిందే. 'ఏలియన్స్ కా ఆగమన్' అనేది ఉపశీర్షిక. జాకీ ష్రాఫ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. మనీశ్ సైనీ దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సినిమాను ఈ నెల 29న విడుదల చేస్తున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్‌ను పంచుకుంది చిత్రబృందం. ఇందులో సూపర్ హీరో పాత్రలో కనిపించనున్నారు జాకీ ష్రాఫ్.

# ఈ రోజుల్లో రూ.100 కోట్ల కలెక్షన్లు పెద్ద విషయం కాదు



బాలీవుడ్ నటి అమీషా పటేల్ సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుత తరం హీరోయిన్లు పీఆర్ టెక్నిక్స్‌తో తమ క్రేజ్‌ను పెంచుకుంటున్నారని ఆమె విమర్శించారు.

"బాక్సాఫీస్‌లో నిజమైన విజయాలు సాధించిన తర్వాతే స్టార్ అని చెప్పుకోవాలి. కేవలం పీఆర్ ప్రచారంతో నంబర్ వన్ అనిపించుకోవడం సరైంది కాదు" అంటూ అమీషా ఘాటు వ్యాఖ్యలు చేశారు.

అంతేకాకుండా "ఈ రోజుల్లో రూ.100 కోట్ల కలెక్షన్లు పెద్ద విషయం కాదు. కనీసం రూ.200 కోట్ల హిట్ కూడా లేకపోయినా కొందరు తమను స్టార్‌లుగా ప్రచారం చేసుకుంటున్నారు" అని పేర్కొన్నారు.

తాను నటించిన సినిమాలు ఇప్పటికీ తన కో-స్టార్స్ కెరీర్‌లో పెద్ద హిట్స్‌గా నిలిచాయని, అయినా ఎప్పుడూ పీఆర్ గేమ్స్ ఆడలేదని అమీషా పటేల్ తెలిపారు.



# మార్పు రావాలి
## : కృతి సనన్

బాలీవుడ్ నటి కృతి సనన్ సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లు ఎదుర్కొంటున్న అసమానతలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా పారితోషికం, సెట్స్‌లో జరిగే వ్యవహారాలపై ఆమె స్పందించారు.

"బడ్జెట్ తగ్గించాల్సి వస్తే ముందుగా హీరోయిన్ రెమ్యూనరేషన్‌పైనే కోత పెడతారు. హీరోలకు ఎక్కువ పారితోషికం ఇచ్చినా, తగ్గింపులు మాత్రం మా దగ్గరే మొదలవుతాయి" అని కృతి తెలిపారు.

అంతేకాకుండా సెట్స్‌లో హీరో రాకముందే హీరోయిన్ రెడీగా ఉందా లేదా అని పదేపదే చెక్ చేయడం కూడా మారాల్సిన సంస్కృతి అని అన్నారు.

తన కెరీర్ ప్రారంభంలో తనతో నటించిన హీరోకి మెరుగైన కారు ఇచ్చారని, అది కేవలం కారు విషయం కాదని... సమాన గౌరవం ఇవ్వకపోవడమే బాధ కలిగించిందని కృతి వెల్లడించారు.

ఇక మహిళా ప్రధాన కథలను ప్రోత్సహించేందుకే తాను నిర్మాణ రంగంలోకి వచ్చానని, బాలీవుడ్‌లో మహిళలకు మరిన్ని బలమైన పాత్రలు రావాల్సిన అవసరం ఉందని కృతి సనన్ పేర్కొన్నారు.

# ప్రపంచంతో పోరాడతాడు.. ప్రేమకు లొంగిపోతాడు




విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'రౌడీ జనార్దన్' నుంచి స్పెషల్ పోస్టర్ విడుదలైంది. ఇప్పటివరకు సీరియస్ లుక్స్‌తో ఆకట్టుకున్న విజయ్... ఈసారి లవ్లీ రొమాంటిక్ పోస్టర్‌లో కనిపించి అభిమానులను ఫిదా చేశారు.

"ప్రపంచంతో పోరాడతాడు.. ప్రేమకు లొంగిపోతాడు" అంటూ చిత్రబృందం విజయ్‌కు బర్త్‌డే విషెస్ తెలిపింది. ఈ సినిమాలో విజయ్ సరసన కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో విజయ్ తొలిసారి తూర్పుగోదావరి యాసలో కనిపించనున్నారని సమాచారం.

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

| సంపుటి : 01 | సంచిక : 119 | మంగళవారం | 12-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938 |
|---|---|---|---|---|---|







## బడ్జెట్ కోతలంటే హీరోయిన్లే బలి కావాలా?



టాలీవుడ్ సెన్సేషన్ '1: నేనొక్కడినే' సినిమాతో వెండితెరకు పరిచయమై, ప్రస్తుతం బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా, నిర్మాతగా, సక్సెస్‌ఫుల్ వ్యాపారవేత్తగా రాణిస్తున్న నటి కృతి సనన్. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె, సినీ పరిశ్రమలో నెలకొన్న లింగ వివక్ష, తన కెరీర్‌లో ఎదుర్కొన్న సవాళ్ల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. పారితోషికం విషయంలో నిర్మాతలు కోతలు విధించాల్సి వస్తే మొదట హీరోయిన్ల జీతాన్నే తగ్గిస్తారని, కానీ బడ్జెట్‌లో ఎక్కువ భాగం హీరోలకే ఇస్తారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సెట్స్‌పై కూడా చిన్న చిన్న విషయాల్లో వివక్ష కనిపిస్తుందని కృతి పేర్కొన్నారు. "షూటింగ్ సమయంలో హీరో వేచి ఉండకూడదని హీరోయిన్ ముందుగా రెడీ అయ్యిందో లేదో చెక్ చేస్తారు. అలాగే కెరీర్ ఆరంభంలో నాతో సమాన హోదా ఉన్న హీరోకి మంచి కారు ఇచ్చి, నాకు మాత్రం సాధారణ కారు ఇచ్చేవారు.

ఇది కారు గురించి కాదు, సమాన గౌరవం గురించి" అని ఆమె స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమలో పితృస్వామ్య ధోరణి ఇంకా బలంగా ఉందని, దీన్ని మార్చాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.తన కెరీర్‌లో 'మిమీ' సినిమా ఒక పెద్ద మలుపు అని, ఆ సినిమాతోనే తనపై ఉన్న అంచనాలు మారాయని కృతి తెలిపారు. 'మిమీ' చిత్రానికి జాతీయ ఉత్తమ నటి అవార్డు రావడం తన జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకమని చెప్పారు. అయితే ఈ స్థాయికి రావడం అంత సులభం కాలేదని, సినీ నేపథ్యం లేకపోవడం వల్ల ఎన్నో అవకాశాలు తన చేజారి స్టార్ కిడ్స్ వద్దకు వెళ్లాయని ఆమె గుర్తుచేసుకున్నారు. "నేను ఏదీ ఉచితంగా పొందలేదు, ప్రతి అవకాశాన్ని నా కష్టంతోనే సంపాదించుకున్నాను" అని ఆమె గర్వంగా చెప్పుకొచ్చారు. ప్రస్తుతం కృతి సనన్, హోమీ అదాజానియా దర్శకత్వంలో వస్తున్న 'కాక్టెయిల్ 2' సినిమాలో షాహిద్ కపూర్, రష్మిక మందన్నలతో కలిసి నటిస్తున్నారు. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

## నితిన్‌తో 'జాతిరత్నాలు' దర్శకుడు



టాలీవుడ్‌లో 'జాతిరత్నాలు' సినిమాతో ఓ సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు అనుదీప్ కెవి, తనకంటూ ఒక ప్రత్యేకమైన కామెడీ శైలిని ఏర్పరచుకున్నారు. అయితే, ఆ తర్వాత వచ్చిన 'ప్రిన్స్', 'ఫంకీ' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోవడంతో ఈ యంగ్ డైరెక్టర్ కొంత ఒత్తిడిలో ఉన్నారు. సోషల్ మీడియాలో ఆయన కామెడీ టైమింగ్‌పై మీమ్స్, ట్రోల్స్ వస్తున్నప్పటికీ, వెండితెరపై ఒక ఫుల్ లెంగ్త్ హిట్‌ను డెలివరీ చేయడం ఇప్పుడు ఆయనకు అత్యవసరంగా మారింది. ఈ క్రమంలో అనుదీప్ తన తదుపరి చిత్రాన్ని యంగ్ హీరో నితిన్‌తో చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించేందుకు ప్లాన్ చేస్తోంది. ప్రస్తుతం నితిన్ కూడా వరుస ఫ్లాపుల తర్వాత ఒక సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో, అనుదీప్ మార్క్ వినోదం నితిన్ ఎనర్జీకి తోడైతే బాక్సాఫీస్ వద్ద మళ్ళీ మ్యాజిక్ చేయొచ్చని చిత్ర వర్గాలు భావిస్తున్నాయి. కేవలం ముక్కలు ముక్కలుగా ఉండే జోకులపైనే ఆధారపడకుండా, ఈసారి బలమైన కథా కథనాలతో ప్రేక్షకులను మెప్పించాలని అనుదీప్ పట్టుదలతో ఉన్నారు. ఇద్దరికీ ఇది ఫామ్‌లోకి రావడానికి అత్యంత కీలకమైన సినిమా కావడంతో, ఈ కాంబినేషన్‌పై ఇండస్ట్రీలో ఆసక్తి నెలకొంది.


## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేతుల మీదుగా "ఎయిరలక్సె" హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్ ప్రారంభం







హైదరాబాద్ ఫిలింనగర్ లో "ఎయిరలక్సె" హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్ ను జుబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ అధికారి ఎస్ కే గుప్త, చిత్ర నిర్మాత రమేష్ పుప్పాల, బీఆర్ఎస్ పార్టీ నేత మొహమ్మద్ జుబెద్ బాషా, నటి ప్రవీణ, బిల్డర్ సాకేత్ అగర్వాల్, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.





"ఎయిరలక్సె" హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్ ఓనర్ నందిని మాట్లాడుతూ – ఫిలింనగర్ అంటే గ్లామర్ ఫీల్డ్ కు చిరునామా. ఇక్కడ మా "ఎయిరలక్సె" హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఈ రోజు మా సెలూన్ ప్రారంభోత్సవానికి వ్చిన అతిథులు అందరికీ థ్యాంక్స్. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ తాము అందంగా, ఆకర్షణీయంగా కనిపించాలని అనుకుంటున్నారు. మేము ఈ బ్యూటీషియన్ ఫీల్డ్ లో 15 ఏళ్లుగా కొనసాగుతున్నాము. లేటెస్ట్ అడ్వాన్స్ టెక్నాలజీతో హెయిర్ అండ్ స్కిన్ కేర్ లో కొత్త ట్రెండ్ క్రియేట్ చేయాలని అనుకుంటున్నాం. మేల్, ఫీమేల్ కు ప్రత్యేకంగా ట్రీట్ మెంట్స్ ఇస్తున్నాము. హెయిర్ ఫాల్, యాంటీ ఏజింగ్, స్కిన్ ఇంప్రూవ్ మెంట్, స్కిన్ గ్లోయింగ్..ఇలా స్కిన్, హెయిర్ కు సంబంధించిన అన్ని ట్రీట్ మెంట్స్ మా "ఎయిరలక్సె" హెయిర్ అండ్ బ్యూటీ సెలూన్ లో అందుబాటులో ఉన్నాయి. అన్నారు.

## రెండు భాగాలుగా 'విశ్వంభర'



బాహుబలి సినిమా ఎప్పుడైతే రెండు భాగాలుగా విడుదలై అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుందో అప్పటినుంచి తెలుగు మేకర్స్ కూడా రెండు భాగాలుగా సినిమాలను చిత్రీకరించడానికి అత్యంత ఉత్సాహాన్ని చూపిస్తున్నారు. కొంతమంది మొదటి భాగం చివరన రెండో భాగానికి హింట్ ఇస్తూ సినిమాను ముగించడం, మొదటి భాగం మంచి విజయాన్ని సాధిస్తే దానికి కొనసాగింపుగా రెండవ భాగాన్ని రూపొందించడం, లేదంటే అలాగే వదిలేయడం కూడా ఈ మధ్య సర్వసాధారణంగా జరుగుతూనే వస్తుంది. ఇలాంటి సమయంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందిన విశ్వంభర చిత్రాన్ని కూడా రెండు భాగాలుగా విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు ప్రస్తుతం ఓ వార్త టాలీవుడ్ సర్కిల్లో వైరల్‌గా మారింది. త్రిష హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు మల్లిడి వశిష్ట దర్శకత్వం వహిస్తున్నారు. ఎం. ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ వారు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం అత్యంత భారీ గ్రాఫిక్స్‌తో రూపొందుతోంది. ఇప్పటివరకు ఈ సినిమా విడుదలపై పెద్దగా స్పష్టత లేదు. ఇక తాజాగా ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. మరి నిజంగానే ఈ సినిమాను రెండు భాగాలుగా విడుదల చేస్తారా? లేదా అనేది తెలియాలి అంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.